సగర కులస్తులు ఆర్థికంగా ఎదగాలి

- నగర కుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాచమల్లు
- కల్యాణమండప స్థలం కోసం రూ. 75 లక్షల వితరణ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి



హాజరైన సగర కులస్తులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు

ప్రొద్దుటూరు క్రైం : నగర కులస్తులు ఆర్థికంగా ఎదగాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. ఎర్రగుంట్ల రోడ్డులోని రెడ్ల కల్యాణమండపంలో ఆదివారం నగర కుల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏదాది క్రితం నగర సోదరులతో సమావేశం అయినప్పుడు కల్యాణ మండపం నిర్మించుకునేందుకు స్థలం కావాలని అడిగారన్నారు. స్థలం తీసుకుంటే అందుకు కావాల్సిన డబ్బు ఇస్తానని నాడు మాట ఇచ్చినట్లు ఎమ్మెల్యే చెప్పారు. ఈ మేరకు నగర సంఘానికి చెందిన పెద్ద మనుషులు కల్యాణ మండపం కోసం 1.25 స్థలం తీసుకున్నారన్నారు. అందుకు కావలసిన రూ. 75 లక్షలను వారికి అందజేశానన్నారు. తాను ఇచ్చిన హామీని హామీ నిలబెట్టుకున్నందుకు ఎంతో ఆనందంగా ఉందని ఎమ్మెల్యే తెలిపారు. ఉప్పర కులస్తుల్లో ఆర్థిక స్థోమత ఉన్న 70-80 మంది చందాలు వేసుకొని రూ. 2 కోట్లు లేదా రూ.2.50 కోట్లతో కల్యాణ మండపాన్ని నిర్మించుకోవచ్చని ఎమ్మెల్యే సూచించారు. నగరుల ఆనందం, అభివృద్ధే తాను కోరుకుంటున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. తన సమర్థత చూసి ఓటు వేయాలన్నారు. ప్రొద్దుటూరును ప్రశాంతంగా ఉంచడానికి తాను ప్రయత్నం చేసి ఉంటేనే ఓటు వేయాలని కోరారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబానికి మేలు జరిగిందని చెప్పారు. అనంతరం నగర కుల పెద్దలు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డికి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లె లక్ష్మీదేవి, నగర కడప జిల్లా అధ్యక్షుడు మజ్జారి వీరమోహన్, రాష్ట్ర నగర కార్పొరేషన్ డైరెక్టర్ ఉప్పర మురళి, రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు నీలం బాలగంగాధర్ తిలక్, జిల్లా కోశాధికారి విశ్వప్రసాద్, మాదాసు రాము, నగర కులస్తులు బంది కిశోర్, సీతంపల్లె రవి, జగతి వెంకట సుబ్బయ్య, జగతి జగన్, మాకం శ్రీరాములు, లక్ష్మీనారాయణ, పేట వెంకటరమణ, మల్లికార్జున, వైఎస్సార్‌సీపీ నాయకులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పేద బ్రాహ్మణ విద్యార్థుల సంక్షేమానికి కృషి



నరేంద్రను సన్మానిస్తున్న బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు

ప్రొద్దుటూరు కల్చరల్: పేద బ్రాహ్మణ విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని హైదరాబాదుకు చెందిన ప్రణీత్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ ప్రణీత్ నరేంద్ర పేర్కొన్నారు. స్థానిక కొత్తరాఘవేంద్రస్వామి ఆలయ సమీపంలోని బ్రాహ్మణ సేవా సంఘం భవనంలో ఆదివారం బ్రాహ్మణ చైతన్య సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, మెడిసిన్ చదువుతున్న పేద బ్రాహ్మణ విద్యార్థుల ఉన్నత విద్యకు, కోచింగ్ ఫీజుతోపాటు, హాస్టల్ వసతి కల్పిస్తానన్నారు. బ్రాహ్మణ నిరుద్యోగుల స్వయం ఉపాధికి తనవంతు తోడ్పాటు అందిస్తానన్నారు.రాజకీయ నాయకుడు కాశీభట్ల సత్యసాయినాథశర్మ మాట్లాడారు. బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు కంబగిరిరావు, బ్రాహ్మణ ప్రముఖులు, అర్చకులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో నగర సంకీర్తన



నగర సంకీర్తనలో పాల్గొన్న మారుతి ప్రసాద్, భక్తులు

ప్రొద్దుటూరు కల్చరల్: స్థానిక మెయిన్‌బజారు రోడ్డులోని శ్రీ ఆత్మారామస్వామి ఆలయంలో అయోధ్య శ్రీరామ ప్రతిష్ఠ సందర్భంగా ఆదివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. వేకువజామున ఆలయ ప్రధానార్చకుడు వంకా దుర్గాప్రసాద్‌శర్మ సీతారామలక్ష్మణ అంజనేయ స్వామి విగ్రహాలకు విశేష అభిషేకాలు, అర్చనలు చేసి ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం ఉత్సవ మూర్తులతో పురవీధుల్లో నగర సంకీర్తన చేశారు. భక్తులు శ్రీరామనామం జపిస్తూ, భక్తి గీతాలు ఆలపించారు. మహిళల కోలాటం, శ్రీరామ లక్ష్మణ అంజనేయస్వామి వేషధారణలు అందరిని ఆకట్టుకున్నాయి. తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి మాజీ సభ్యుడు టంగుటూరి మారుతి ప్రసాద్, ఆలయ ప్రెసిడెంట్ పెద్దరామయ్య, సెక్రటరి రామాంజనేయులు, ట్రెజరర్ నాగరాజు, మేనేజర్ రఘువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

నాస్తిక మేళాను జయప్రదం చేయండి

కడప వైఎస్ఆర్ సర్కిల్ : గుంటూరు జిల్లా మంగళగిరి సమీపంలోని చార్వాక ఆశ్రమంలో ఫిబ్రవరి 11, 12 తేదీల్లో జరిగే 32వ జాతీయ నాస్తిక మేళాను జయప్రదం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జి.ఓబులేసు, జిల్లా సీపీఐ కార్యదర్శి గాలి చంద్ర కోరారు. ఆదివారం నగరంలోని జిల్లా పరిషత్ హాల్ ఆవరణలో చార్వాక ఆశ్రమం క్యాలెండర్, నాస్తిక మేళా కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ పాలకులు మనుధర్మం ప్రచారం చేసే అసమానతలు, అన్యాయాలను నేటి రాజ్యాంగం స్థానంలో ప్రతిష్ఠించాలని ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. మేడే, అక్టోబర్ విప్లవం లాంటి వాటికి తోడుగా దేశీయ సంస్కృతిలో భాగంగా నాస్తిక మేళాను ఆచరణలో పెడుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారత నాస్తిక సమాజం రాష్ట్ర నాయకులు పల్లవోలు రమణ, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి చిన్నం పెంచలయ్య, రాష్ట్ర నాయకులు సుబ్బు, గురప్ప, సూరి, సీపీఐ నగర కార్యదర్శి వెంకట శివ, బాదుల్లా, రైతు సంఘం కడప జిల్లా అధ్యక్షుడు ఎంవీ సుబ్బారెడ్డి, సావంత్ సుధాకర్, వలరాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే ఉన్నతస్థాయికి చేరుకుంటారు



విద్యార్థులకు నగదు అందిస్తున్న సంఘం నాయకులు

జమ్మలమడుగు : చదువుకుంటేనే ఉన్నతస్థాయికి చేరుకుంటారని హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ బడిగించల విజయలక్ష్మి తెలిపారు. ఆదివారం తొగట వీర క్షత్రియ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. చదువు మన జీవితాలను ప్రభావితం చేయడంతోపాటు సమాజంలో ఎలా బ్రతకాలో నేర్పుతుందన్నారు. అనంతరం తొగట వీర క్షత్రియ అన్నదాన సత్రం అధ్యక్షుడు వల్లా శేషయ్య, సెంట్రల్ జీఎస్టీ సూపరింటెండెంట్ రవిశంకర్‌లు మాట్లాడుతూ తొగట వీరక్షత్రియుల నిరుపేద పిల్లలకు ప్రతి ఏడాది పరీక్షలు నిర్వహించి వారికి నగదు సాయం చేస్తున్నామన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులతోపాటు నగదును అందించారు. తొగట వీర క్షత్రియుల సంఘం అధ్యక్షుడు సూర్యనారాయణ పాల్గొన్నారు.

24న విగ్రహ ఆవిష్కరణ



రావుల మునిరెడ్డి (ఫైల్)

రాజుపాళెం : మండలంలోని వెలవలి గ్రామంలోని సాయిబాబా గుడి వద్ద 24వ తేదీన బుధవారం స్వాతంత్య్ర సమర యోధులు రావుల మునిరెడ్డి విగ్రహ ఆవిష్కరణ చేయనున్నట్లు ఆయన కుమారులు హనుమా రెడ్డి, రమణారెడ్డి, సురేంద్ర నాథ రెడ్డి, న్యాయవాది సుధాకర్ రెడ్డి ఆదివారం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంబటూరి వీర నారాయణ రెడ్డి రిటైర్డ్ ఐపీఎస్, విశ్రాంత అధ్యాపకులు కసిరెడ్డి వెంకటపతి రెడ్డి, మండల ఇన్‌చార్జి ఎంపీపీ నారాయణ రెడ్డి తదితరులు హాజరవుతారని పేర్కొన్నారు. శ్రేయోభిలాషులు, బంధువులు, గ్రామస్తులు వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

ఉచిత గుండె వైద్య శిబిరం



గుండె పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ శ్రీనాథ్‌రెడ్డి

ప్రొద్దుటూరు క్రైం : స్థానిక నెహ్రూరా రోడ్డులోని లక్ష్మీ కార్డియాక్ సెంటర్‌లో ఆదివారం ఉచిత గుండె, కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ పాతకోట శ్రీనాథ్‌రెడ్డి 46 మందికి గుండె పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా ఈసీజీ, గుండె స్కానింగ్ చేశారు. అలాగే డాక్టర్ హరిత 30 మందికి ఉచితంగా కటి పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు 34 ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించినట్లు డాక్టర్ పాతకోట శ్రీనాథ్‌రెడ్డి తెలిపారు.

ఉర్దూ ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేయాలి

కడప ఎడ్యుకేషన్ : ప్రభుత్వం త్వరలో నిర్వహించనున్న డీఎస్సీలో ఉర్దూ మీడియం ఎస్‌జీటీ, స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయ ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని రూట నాయకులు కోరారు. ఈ విషయమై ఆదివారం రూట రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు సయ్యద్ హిదయతుల్లా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఇక్బాల్, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి అసదుల్లాబాషా.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ గౌసల్ ఆజాంను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉర్దూ మీడియానికి తగినంత మంది ఉపాధ్యాయులు లేక విద్యార్థులు నష్టపోతున్నారన్నారు. వేల సంఖ్యలో అభ్యర్థులు ఉర్దూ మీడియం డీఈడీ, బీఈడీలు పూర్తి చేసి డీఎస్సీ కోసం ఎదురు చూస్తున్నారన్నారు. వెంటనే డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసి ఖాళీలు భర్తీ చేయాలన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హజ్ కమిటీ చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రూట డైరీ కమిటీ చైర్మన్ హాజీ అబ్దుల్ హకీమ్, రాష్ట్ర నాయకులు సత్తార్ ఫైజీ, సిరాజుద్దీన్ పాల్గొన్నారు.

సెలవు రోజూ కులగణన సర్వే



రాచాయిపేటలో కులగణన సర్వేను పర్యవేక్షిస్తున్న ఈఓపీఆర్డీ హసీనా

గోపవరం : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన సర్వే సెలవు రోజు ఆదివారం కూడా మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలో నిర్వహించారు. వలంటీర్లు, సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్లి కులగణన సర్వేను ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. క్లస్టర్ల వారీగా సచివాలయ సిబ్బందిని కులగణన సర్వేకు పర్యవేక్షకులుగా నియమించడంతో వలంటీర్లతో పాటు సచివాలయ సిబ్బంది కూడా విధులు నిర్వహించారు. ఈఓపీఆర్డీ హసీనా అన్ని సచివాలయాల్లో జరుగుతున్న కులగణన సర్వేను పర్యవేక్షించారు. ఈ నెల 28వ తేదీ ప్రభుత్వం తుదిగడువు ఇవ్వడంతో సర్వే ముమ్మరంగా కొనసాగుతుంది. ఈ నెల 19 నుంచి మొదలైన సర్వే ఇప్పటివరకు దాదాపు మండల వ్యాప్తంగా 40 శాతంపైగా పూర్తయినట్లు అధికారులు వెల్లడించారు. గ్రామ పంచాయతీల డీడీఓలు విజయకుమార్, శ్రీనివాసులరెడ్డి, మోశ, వెంకటసుబ్బయ్య గ్రామాల్లో నిర్వహిస్తున్న సర్వేను పర్యవేక్షిస్తూ వలంటీర్లకు, సచివాలయ సిబ్బందికి సూచనలు ఇస్తున్నారు.

గెలుపోటములను సమానంగా తీసుకోవాలి



విజేత జట్టుతో నిర్వాహకులు

బద్వేలు అర్బన్ : క్రీడాకారులు గెలుపోటములను సమానంగా తీసుకోవాలని వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు నాగిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. సంక్రాంతి సందర్భంగా మండల పరిధిలోని బయనపల్లె గ్రామంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ఆదివారంతో ముగిశాయి. మొత్తం 34 జట్లు పాల్గొన్న ఈ టోర్నమెంట్‌లో ఆదివారం బయనపల్లె, భాకరాపేట జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ జరిగింది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన బయనపల్లె జట్టు నిర్ణీత 12 ఓవర్లలో 6వ వికెట్లు కోల్పోయి 115 పరుగులు చేసింది. 116 పరుగుల లక్ష్యంతో అనంతరం బ్యాటింగ్‌కు దిగిన భాకరాపేట జట్టు నిర్ణీత 12 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 108 పరుగులతోనే సరిపెట్టుకుంది. దీంతో విజేతగా నిలిచిన బయనపల్లె జట్టుకు రూ.50,016లు, రన్నరప్‌గా నిలిచిన భాకరాపేట జట్టుకు రూ.30,016లు బహుమతిగా అందజేశారు. పంచాయతీ సర్పంచ్ ఆరేళ్ళవేణుయాదవ్, ఉప సర్పంచ్ రవికుమార్‌రెడ్డి, ఆర్గనైజర్లు రవికుమార్ రెడ్డి, విజయసింహారెడ్డి, సునీల్, క్రిష్టారెడ్డి, రాం ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆశాజనకంగా కొర్రపంట





సాగులో ఉన్న కొర్రపంట (ఇన్‌సెట్) కంకులు

రాజుపాళెం : మండలంలోని కుందూ పరివాహక, కేసీ చాపాడు కాలువ పరిధిలో సాగైన కొర్రపంట ప్రస్తుతం ఆశాజనకంగా ఉంది. కాలువలకు అరకొరగా వస్తున్న నీటిని నమ్ముకుని ఈ పంటను విస్తారంగా సాగు చేశారు. ముందస్తుగా సాగు చేసిన పంట కళకళలాడుతూ ఉండటంతో ఆదారిలో వెళ్లే వాహనదారులను ఆకర్షిస్తోంది. మినుము పంట నూర్పిళ్ల అనంతరం సాగు చేసిన పంట మొలక దశలో ఉంది. గత ఏడాది ఈ పంటను సాగు చేసినప్పుడు దిగుబడులు బాగా రావడంతోపాటు ధరలు కూడా బాగుండటంతో ఈ ఏడాది రెండో పంటగా కొర్రపంటను సాగు చేసినట్లు రైతులు చెబుతున్నారు.

ప్రచారం

అట్లూరు : యోగివేమన జయంతిని పురస్కరించుకుని ఆదివారం బద్వేలు మండలంలోని గుండం రాజుపల్లె, విజయరామాపురం, తిమ్మరాజుపల్లె, ఓగూరుకొట్టాలు, గూడెం, శ్రీలక్ష్మీపురం, తిరువెంగళాపురం గ్రామాల్లో త్రైత సిద్ధాంతం - ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం నిర్వహించారు. త్రైత సిద్ధాంతం - ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక దుత్తలూరు కమిటీ అధ్యక్షుడు జి.ప్రసాద్, సభ్యులు జి.పెంచలరత్నం, డి.మధు, వి.కొండలరావు, డి.రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వాదం



దువ్వూరు: వైఎస్సార్‌సీపీ దువ్వూరు మండల కన్వీనర్ చిరాకి బాషా కుమారుడు అబ్దుల్ రెహమాన్ వివాహ వేడుక స్థానిక సీవీవీ కళ్యాణ మండపంలో జరిగింది. ఈ వేడుకకు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి హాజరైన వధూవరులను ఆశీర్వదించారు. ఈయనతో పాటు వ్యవసాయశాఖ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు తిరుపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

క్లుప్తంగా

25న మండల సర్వ సభ్య సమావేశం

చాపాడు: స్థానిక మండల పరిషత్ కార్యాలయ సభా భవనంలో ఈ నెల 25న మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు మండల అభివృద్ధి అధికారి శ్రీధర్‌నాయుడు తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించనున్న ఈ సమావేశానికి ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి హాజరుకానున్నారని, ఈ సందర్భంగా అన్ని శాఖలకు చెందిన అధికారులతో పాటు ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు హాజరుకావాలని ఎంపీడీఓ కోరారు.

రేపు పల్లవోలులో జగనన్న ఆరోగ్య సురక్ష

చాపాడు: మండలంలోని పల్లవోలు గ్రామంలోని గ్రామ సచివాలయ భవన సముదాయం వద్ద మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ శ్రీధర్‌నాయుడు తెలిపారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకూ నిర్వహించే శిబిరంలో ఐదు మంది ప్రత్యేక వైద్య నిపుణులతో అన్ని రకాలైన వైద్య పరీక్షలు జరుగుతాయన్నారు. గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ కోరారు.

నిరసన

చాపాడు: సమస్యల పరిష్కారం కోరుతూ అంగన్వాడీ వర్కర్లు చేపట్టిన సమ్మె ఆదివారం 41వ రోజుకు చేరింది. ఈ క్రమంలో మండల కేంద్రమైన చాపాడులోని మండల రెవెన్యూ కార్యాలయం వద్ద అంగన్వాడీ వర్కర్లు నిరసన చేపట్టారు. ప్రభుత్వం వేతనాల పెంపుపై జీఓ విడుదల చేయాలని, తమ సమస్యలన్నీ వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

విప్లవయోధుడు లెనిన్



లెనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

బద్వేలు అర్బన్ : ప్రపంచానికి నూతన సమాజాన్ని పరిచయం చేసిన పోరాట యోధుడు కామ్రేడ్ ఐ.వి.లెనిన్ అని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ పేర్కొన్నారు. లెనిన్ శత వర్ధంతిని పురస్కరించుకుని ఆదివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో లెనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెట్టుబడిదారీ, బానిస వ్యవస్థకు వ్యతిరేకంగా కారల్‌మార్క్స్, ఏంగెల్స్‌లు కమ్యూనిస్టు ప్రణాళికను రచిస్తే దానిని అనుసరించి జార్ చక్రవర్తుల రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం సాగించి రష్యా విప్లవాన్ని సాధించిన మహనీయుడు లెనిన్ అని కొనియాడారు. లెనిన్ పోరాటస్ఫూర్తిని ప్రతి కమ్యూనిస్టు కార్యకర్త అలవరుచుకోవాలని పిలుపునిచ్చారు. సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి చంద్రమోహన్‌రాజు, పట్టణ కార్యదర్శి బాలు, జిల్లా సమితి సభ్యులు వెంకటరమణ, పట్టణ సహాయ కార్యదర్శి నరసింహా, గోపవరం మండల కార్యదర్శి పెంచలయ్య పాల్గొన్నారు.

వేమన పద్యాలజ్ఞానం తెలియజేయాలి



పోరుమామిళ్లలో వేమన పద్యాల ప్రచారం నిర్వహిస్తున్న ప్రబోధ సేవాసమితి సభ్యులు

పోరుమామిళ్ల: వేమన గొప్పతాత్వికుడని, త్రైత సిద్ధాంత ఆదికర్త ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన నిగూఢ తత్వార్థ బోధినిలో 110 వేమన పద్యాలకు ఆధ్యాత్మిక వివరణ రాశారని త్రైతసిద్ధాంత ప్రబోధ సేవాసమితి అధ్యక్షులు రమేష్ పేర్కొన్నారు. ఆదివారం యోగి వేమన జయంతిని పురస్కరించుకొని పోరుమామిళ్లలో సేవాసమితి సభ్యులు వేమన గ్రంథాల ప్రచారం నిర్వహించారు. వేమన జ్ఞానం ప్రజల్లోకి గొప్పగా తీసుకెళ్లేందుకు ఇందూ జ్ఞాన వేదిక, ప్రబోధ సేవాసమితి కృషి చేస్తుందన్నారు. పోరుమామిళ్లలో సేవాసమితి సభ్యులు శివ, సుభాషిణి, లక్ష్మీదేవి, వెంకటేష్, నారాయణ తదితరులు వేమన పద్యాల వివరణ కలిగిన త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథాల ప్రచారం నిర్వహించారు.

భక్తిశ్రద్ధలతో భగవద్గీత పారాయణం

ప్రొద్దుటూరు కల్చరల్: స్థానిక వెంకటేశ్వర్లపేటలోని శ్రీజగద్గురు వేదాంతం లక్ష్మణాచార్యుల 82వ వార్షికోత్సవాల ముగింపు సందర్భంగా ఆదివారం సంపూర్ణ భగవద్గీతా పారాయణం చేశారు. శ్రీకాళహస్తికి చెందిన శ్రీరామ చైతన్య స్వామి స్కందోపనిషత్ పై ప్రవచనాలు చేశారు. గీతా పారాయణ ప్రాముఖ్యతను, భగవద్గీత గొప్పదనాన్ని వివరించారు. సాధు పద్మభూషణ్ చిత్రించిన వేదాంతం లక్ష్మణాచార్యుల చిత్రపటాలను ఈ సందర్భంగా పలువురు అతిథులు ఆవిష్కరించారు. ఆశ్రమ అధ్యక్షుడు వద్ది నరసింహులు, పలు ప్రాంతాలకు చెందిన ఆధ్యాత్మిక ప్రసంగీకులు బ్రహ్మశ్రీ జీఎస్ శాస్త్రీ, లక్ష్మణస్వామి, అనయ్య తీర్థులు, యోగానంద, సుబ్బమ్మ, రామసుబ్బమ్మ, ఉమా సుదర్శన్, విజయమ్మ, ఆశ్రమ నిర్వాహకులు, వేదాంతం లక్ష్మణాచార్యుల శిష్యులు పాల్గొన్నారు.

జై శ్రీరామ్!

రామనామం.. ఒక పేరు కాదు..
అదొక మహా మంత్రం..
మనిషి గతిని మార్చే జీవన సూత్రం..
అయోధ్యలో బాలరాముడి ప్రాణప్రతిష్ఠ
నేపథ్యంలో నియోజకవర్గంలోని
రామాలయాలు అందంగా
ముస్తాబయ్యాయి. ఊరూవాడా
జై శ్రీరామ్ నామమే ధ్వనిస్తోంది. !



కాశినాయన: ముస్తాబైన రామాలయం

కాశినాయన:అయోధ్యలో బాలరాముడు ప్రాణప్రతిష్ఠను పురస్కరించుకుని మండలంలోని రామాలయాలు ముస్తాబయ్యాయి. సోమవారం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల లోపల అయోధ్యలో బాలరాముని ప్రాణప్రతిష్ఠ జరగనుంది. ఈ నేపథ్యంలో గ్రామాల్లోని అన్ని రామాలయాలను ముస్తాబు చేశారు. మండలంలోని ప్రతి హిందువు ఇంటిపైన జైశ్రీరామ్ అనే జెండాలను ఎగురవేశారు. అన్ని రామాలయాల్లో ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. పలు గ్రామాల్లో అన్నదానంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేశారు. అన్ని గ్రామాల ప్రజలు ఈ వేడుకను ఘనంగా జరుపుకోనున్నారు.

ఉద్యమంలా అక్షింతల పంపిణీ

పోరుమామిళ్ల: అయోధ్య రామమందిర ప్రతిష్ఠ సందర్భంగా పోరుమామిళ్ల, రంగసముద్రం పంచాయతీల్లో అక్షింతల పంపిణీ ఓ ఉద్యమంలా సాగుతోంది. సోమవారం అయోధ్యలో విగ్రహ ప్రతిష్ఠ జరగనున్న నేపథ్యంలో ప్రజల్లో ఓ గొప్ప కదలిక కనిపిస్తోంది. ఆయోధ్య శ్రీరామ్ భక్తిలో అందరూ మునిగిపోయారు.మరో వైపు యువకులు జై శ్రీరామ్ జెండాలు తీసుకొని ప్రతి ఇంటిపై ఎగిరేలా కృషి చేస్తున్నారు.ప్రధాన రహదారి కూడా రంగురంగు విద్యుత్ దీపాల వెలుగులు విరజిమ్ముతోంది.



పోరుమామిళ్ల మూలవీధి, తంబాబానివీధుల్లో జెండాలతో ప్రచారం చేస్తున్న యువత



మైదుకూరులో బైక్ ర్యాలీ

నేడు పట్టాభిషేకం

ప్రొద్దుటూరు కల్చరల్: స్థానిక శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరిదేవి ఆలయంలో సోమవారం సీతారాముల పట్టాభిషేక మహోత్సవాన్ని నిర్వహించనున్నట్లు ఆర్యవైశ్యసభ అధ్యక్షకార్యదర్శులు బుశెట్టి రామ్మోహనరావు, మురికి సుబ్రహ్మణ్యం ఒక ప్రకటనలో తెలిపారు. దేవతామూర్తులను విశేష అభిషేకాలు, అర్చనలతో పాటు ప్రత్యేక అలంకరణతో పాటు సీతారాముల పట్టాభిషేకం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. అయోధ్య నుంచి వచ్చిన కంకణాలను పాల్గొన్న భక్తులకు అందిస్తామని పేర్కొన్నారు.

- స్థానిక శ్రీ ముక్తిరామలింగేశ్వరస్వామి ఆలయంలో సోమవారం 108 మహిళలతో కోదండ రామస్వామి ఆలయం నుంచి శోభాయాత్ర, 108 కలశాల గంగాజలంతో కోదండరామస్వామికి అభిషేకం, హనుమాన్ చాలీసా పారాయణం, భగవద్గీత పారాయణం చేయనున్నారు. ఆలయంలలో అయోధ్య ప్రాణ ప్రతిష్ఠను ఎల్ఈడీ స్క్రీన్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేయనున్నారు. మధ్యాహ్నం అన్నప్రసాద వినియోగం ఉంటుందని వివరించారు.

బైక్ ర్యాలీ

మైదుకూరు: బాలరాముడి విగ్రహ ప్రతిష్ఠను పురస్కరించుకుని ఆదివారం మైదుకూరులో జై శ్రీ రామ నినాదాలతో బైక్ ర్యాలీ నిర్వహించారు. వీహెచ్‌పీ, ఆర్ఎస్ఎస్, సమరసత సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని నాలుగు రోడ్ల లో బైక్ ర్యాలీ నిర్వహించారు.

108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం

వేంపల్లి : స్థానిక మెయిన్ బజార్‌లోని వీరాంజనేయ స్వామి ఆలయం నందు 108 సార్లు సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. నేడు అయోధ్య రామాలయ ప్రారంభోత్సవానికి సంఘీభావంగా ఆదివారం భక్తులందరూ ఈ హనుమాన్ చాలీసా సామూహిక పారాయణంలో సుమారు 200 మంది పాల్గొని సంకల్పించారు. ఈ సందర్భంగా శ్రీరాముని సంబంధించిన వివిధ రంగవల్లులు వేశారు. వారు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా కోట్లకొలది హిందూ ప్రజానీకం ఎదురుచూస్తున్న దాదాపు 500 సంవత్సరాల సుదీర్ఘ నిరీక్షణ ఎందరో భక్తుల త్యాగాల కళ నెరవేరుతున్న శుభవేళ నేడు ఆసన్నమైందన్నారు. 108 సార్లు ఈ హనుమాన్ చాలీసా పారాయణం చదవడం వల్ల సర్వసంకటాలు, భయాలు, విపత్తులు, దుష్టశక్తులు, దృశ్యవ భావాలు, శని ప్రభావం తొలగించబడి మన శ్శాంతి, మనోవాంఛపరిశుద్ధి, దైవిక శక్తి యొక్క తోడు, బుద్ధిబలప్రాప్తి లభిస్తాయన్నారు. అనంతరం భక్తులందరికి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో కార్యనిర్వాహకులు రాజారాం, దేరంగుల రామాంజనేయులు, పాల్గొన్నారు.

నేడు సీతారాముల కల్యాణం

వీరపునాయునిపల్లె : అయోధ్యలో రాముని విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం చేపడుతున్న శుభ సందర్భంగా సోమవారం మండలంలోని అన్ని గ్రామాల్లోని రామాలయాల్లో కల్యాణ మహోత్సవాలు, గ్రామోత్సవాలు, అన్నదానాలు నిర్వహించనున్నారు. గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది.